క్లుప్తంగా

విజయపురంలో వర్షం

విజయపురం (నగరి): విజయపురం మండలంలో శనివారం తెలికపాటి వర్షం పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ వేడిమికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం తెలికపాటి వర్షం పడడంతో వాతావరణం చల్లబడింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సాగు పనులకు కొంత ఊరట నిచ్చాయి.

ఓంశక్తి భక్తబృందం అన్నదానం



నగరి: పట్టణంలో టీటీడీ అనుబంధంలోని శ్రీకరియామణిక్యస్వామి ఆలయంలో ఓంశక్తి ఆలయ భక్తబృందం భక్తులకు అన్నదానం చేసింది. దేవస్థానం ప్రారంభించిన ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈవారం ఓంశక్తి ఆలయ భక్త బృందం సుమారు 300 మందికి భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఆలయ అధికారులు వెంకటరమణ, గుణశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు, డాక్టర్ మంజుల, ఓంశక్తి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాడి ఆవు మృతి



మృతి చెందిన పాడి ఆవు

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం లో విద్యుత్ షాక్‌తో జయరామిరెడ్డికి చెందిన పాడి ఆవు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. శనివారం సాయంత్రం వర్షం కురవడంతో విద్యుత్ స్తంభానికి ఉన్న స్టే వైరు ద్వారా కరెంటు సరఫరా అయ్యింది. ఆ సమయంలోనే విరాటపురం వైపుగా ఆర్టీసీ బస్సు రావడంతో పక్కనే ఉన్న రెండు పాడి ఆవులు బెదిరి స్టే వైరు వైపు రావడంతో విద్యుత్ షాక్ తగిలింది. ఈ ఘటనలో ఒక పాడి ఆవు మృతి చెందింది. మరో పాడి ఆవు ప్రమాదం నుంచి బయటపడింది.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం



కార్వేటినగరం: మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేతవేణుగోపాలస్వామి ఆలయంలో పట్టణానికి చెందిన ప్రసాద్ కుటుంబ సభ్యులు శనివారం అన్నదానం చేశారు. టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. దాతలు ముందుకొచ్చి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు.

గృహసారథులే పార్టీకి పట్టుగొమ్మలు



మాట్లాడుతున్న పద్మనాభరెడ్డి

వెదురుకుప్పం: వైఎస్సార్‌సీపీకి గృహసారథులే పట్టుకొమ్మలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆళ్లమడుగులో మండల ఇన్‌చార్జి బట్టే సుబ్రమణ్యంతో కలిసి గృహసారథులతో సమావేశాన్ని నిర్వహించారు. గృహ సారథులకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. అందరూ సమష్టిగా పార్టీ కోసం కష్టపడాలని సూచించారు. సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, నాయకులు దామోదరరెడ్డి, రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా కానగలమ్మ కొలుపు



అమ్మవారి ఊరేగింపు

కార్వేటినగరం: మండల కేంద్రంలోని శివాలయం వీధిలో వెలసి ఉన్న శ్రీకానగలమ్మ కొలుపులో భాగంగా శనివారం అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఉదయం ప్రత్యేక పూజల అనతరం భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలు, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం యాదవుల ఆచారం ప్రకారం హరికథ కాలక్షేపం నిర్వహించారు. రాత్రి ప్రత్యేక అమ్మవారిని కొలువుదీర్చి మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గురుమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

చెరిగిపోని జ్ఞాపకం వైఎస్సార్

నగరి: మదిలో చెరిగిపోని జ్ఞాపకం వైఎస్సార్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహానేతకు ఘన నివాళి అర్పించారు. శనివారం బైపాస్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రెండు కార్యక్రమాల్లో మంత్రి సోదరుడు, వైఎస్సార్ సీపీ నేత రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహానేతకు ఘన నివాళి అర్పించారు. వంద మంది మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్‌లను అందజేశారు. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సంతకం చేసిన మహానేత ప్రజల గుండెల్లో చెరగని జ్ఞాపకమయ్యారన్నారు. వైస్ చైర్మన్లు బాలన్, వెంకటరత్నం రెడ్డి, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, ఢిల్లీ, మండల సచివాలయ కన్వీనర్ దయానిధి, నాయకులు బీడీభాస్కర్, భూపాలన్, ఆనంద్, ఎల్లప్పరెడ్డి, హమీద్, సింగిల్‌విండో చైర్మన్ తిరుమలరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



పుత్తూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత రాంప్రసాద్‌రెడ్డి

ఆదర్శప్రాయుడు వైఎస్సార్

పుత్తూరు రూరల్: ప్రజల మనిషగా చరిత్ర పుటల్లో నిలిచిపోయిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆదర్శనీయులని మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రాం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. పుత్తూరు వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి ఆయన గజమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్ జయప్రకాష్, ఎంఎల్‌ఓ దిలీప్‌మొదలి, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్లు లారీ మోహన్, మనోహర్‌రెడ్డి, జయచంద్రన్, కౌన్సిలర్లు ఏకాంబరం, బాలసుబ్రమణ్యం, నాయకులు చిరంజీవియాదవ్, మురళీయాదవ్, కుట్టి, కడియాలనాయుడు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పుత్తూరు మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఏ.హరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ సర్కిల్‌లో అన్న దానం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ డి.శంకర్, నాయకులు మోహన్‌రెడ్డి, ప్రసాద్, ఏకాంబరం, ప్రవీణ్, శివ, కడియాలనాయుడు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పుత్తూరు : అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ శంకర్

నింద్ర మండలంలో..

నింద్ర: మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో, బస్టాండ్ వద్ద, కర్పరవేడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, దుర్గాదేవి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, జిల్లా మహిళా కార్యదర్శి మేరీ, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అనిల్, ఎంపీటీసీ సభ్యుడు విజేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



నింద్రలో వైఎస్సార్‌కు నివాళులు





నగరి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి, నాయకులు, నగరి: అన్నదానం

13న పుత్తూరు గంగ జాతర

పుత్తూరు రూరల్: ఈనెల 13న పుత్తూరు గంగ జాతర వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ గ్రామ దేవత ఆరేటమ్మ దేవతకు పాలాభిషేకం, సాయంత్రం ఊరేగింపు ఉంటుందన్నారు. అదే రోజు రాత్రి గంగ జాతర చాటింపు ఉంటుందని తెలిపారు. 10వ తేదీ నుంచి 12 వరకు పురవీధుల్లో గెరిగ ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. 12వ తేదీ రాత్రి చాటుబండి ఊరేగింపు, 13వ తేదీ ఉదయం జాతర, సాయంత్రం పాటకచ్చేరి నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ మేరకు వాల్ పోస్టర్లను విడుదల చేశారు.

625 నూతన పెన్షన్లు మంజూరు



తడుకుపేటలో దివ్యాంగ పెన్షన్ అందిస్తున్న వైస్ఎంపీపీ కన్నియప్ప

నగరి: నగరి మున్సిపల్, మండల ప్రాంతాలకు 625 నూతన పెన్షన్లు మంజూరయ్యాయి. ఒకటో తేదీ శనివారమే పెన్షన్లను ఆయా వార్డుల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. పలు కారణాలతో పెన్షన్లు మంజూరు కాని వారిని గడప గడపలో మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించి మంజూరు చేశారు.

వెదురుకుప్పంలో భారీ వర్షం

వెదురుకుప్పం: మండలంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సుమారు అర్ధ గంటకుపైగా ఎడతెరపి లేకుండా వర్షం పడింది. వెదురుకుప్పం, ఇనాంకొత్తూరు, కొమరగుంట, పచ్చికాపల్లం, టీకేఎంపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురవడంతో పొలాల్లో వర్షపు నీరు నిలిచింది. ఉదయం నుంచి ఎండ వేడిమికి అవస్థలు పడిన జనం వర్షంతో ఉపశమనం పొందారు. వాతావరణం చల్లబడి కాస్త సేదతీరారు.

తాను గెలిచి.. దేశాన్ని గెలిపించాలి

పుత్తూరు రూరల్: ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విజయం సాధించడం ద్వారా తన కుటుంబాన్ని, దేశాన్ని గెలిపించిన వారుగా కీర్తిని గడించాలని ప్రముఖ సైకాలజిస్టు, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు తెలిపారు. శనివారం స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామంలో భాగంగా వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. నిర్దేశించుకొనే ఉన్నతమైన లక్ష్యాలే జీవితాన్ని మలువులు తిప్పుతాయన్నారు. ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలైన రామాయణం, మహాభారతంలో గొప్ప వ్యక్తిత్వ పాఠాలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి, కార్యక్రమ సమన్వయ కర్త టి.నరసింహులు, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి రోశయ్య, సభ్యులు శంకర్‌రెడ్డి, దూరదర్శన్ విశ్రాంత అధికారి నారాయణ, వైస్ ప్రిన్సిపాళ్లు కోటేశ్వరయ్య, వీరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యూష సుబ్బారావు

9న జాతీయ లోక్ అదాలత్

పుత్తూరు రూరల్: పుత్తూరు సబ్‌కోర్టు ఆవరణలో ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా పోలీసు అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌సీ రాఘవేంద్ర శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రామిసరీ నోటు, చెక్కు బౌన్స్ కేసులు రాజీ అయ్యేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సివిల్, రాజీకి లోబడిన క్రిమినల్ కేసులు, మనోవర్తి, ప్రీలిటిగేషన్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నగదుతో పాటు విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు మానసిక ఆందోళనలకు దూరం కావాలంటే రాజీ మార్గమే సురక్షితమైనదని కక్షిదారులకు అవగాహన కల్పించాలని వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



జడ్జి రాఘవేంద్ర

ముమ్మరంగా ఈ క్రాప్ నమోదు

విజయపురం (నగరి): మండలంలో ఈ క్రాప్ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరుగుతోందని ఏవో రజినికుమారి తెలిపారు. శనివారం పన్నూరు, జగన్నాథపురం, మాధవరం పంచాయతీల్లో ఈ క్రాప్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. మండలంలో 3300 ఎకరాల్లో పంటలు సాగులో ఉన్నాయని, అందులో 2,900 ఎకరాల్లో పంటల వివరాలు నమోదు చేసినట్లు వివరించారు. పంట నష్టపోయినప్పుడు ప్రభుత్వం అందించే పరిహారం అందుకోవాలంటే ఈక్రాప్ నమోదు తప్పనిసరని పేర్కొన్నారు.



పన్నూరులో ఈ క్రాప్ నమోదు చేస్తున్న ఏఓ

సమస్యలు పరిష్కరించాలని వినతి

పుత్తూరు రూరల్: బిల్డింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్‌కు శనివారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు.యూనియన్ జిల్లా కార్యదర్శి శీను, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ క్లైమ్‌లనువెంటనే చెల్లించాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని, గృహ నిర్మాణాలకు రుణాలు మంజూరు చేయాలని కోరారు.



మున్సిపల్ చైర్మన్ హరికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు



తిరుచ్చిపై ఉభయ దేవేరులతో స్వామివారి ఊరేగింపు

తిరుచ్చిపై ప్రసన్నుడి వైభవం

పుత్తూరు రూరల్: టీటీడీ అనుబంధంలో అప్పలాయగుంటలో ఉన్న శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం శనివారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. శ్రావణ మాసం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేతంగా ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను పట్టు పీతాంబరాలు, సర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ఊయలలో కొలువు దీర్చారు. భక్తి కీర్తనల నడుమ ఊంజల్ సేవ కనుల పండువగా జరిగింది. అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారు ఉభయ దేవేరులతో తిరుచ్చి వాహనంపై కొలువుదీరి తిరువీధుల్లో విహరించారు. ఈ భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. అర్చకులు రమణాచార్యులు, ఆలయ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్



పెనుమూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- నివాళులర్పించిన పార్టీ నాయకులు, అభిమానులు

శ్రీరంగరాజపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ ప్రదాత అని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని 49కొత్తపల్లిమిట్టలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన అమలు చేసిన పథకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మణి, డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యారెడ్డి, సర్పంచ్ ఢిల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని వెదురుకుప్పం, పచ్చికాపల్లం, జక్కిదొన, గంటావారిపల్లె, దేవళంపేట గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేవళంపేటలో సర్పంచ్ గోవిందయ్య వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. తిప్పినాయుడు పల్లె సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, సర్పంచ్‌లు కావేరి, భువనేశ్వరి, పార్టీ నాయకులు పద్మనాభరెడ్డి, బండి గోవర్ధన్‌రెడ్డి, పురుషోత్తం, బట్టె సుబ్రమణ్యం, రామయ్య, ఏఎంసీ డైరెక్టర్ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలసముద్రం: మండలంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, సర్పంచ్ అయ్యప్ప, గాలి మహేష్ బాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. దీనబంధుపురంలో 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నాయకులు పోలయ్య, ధనంజయులు, ఆనందన్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండల కేంద్రంలోని రాజన్న విగ్రహానికి సర్పంచ్ ధనంజయవర్మ, పార్టీ నాయకులు ధనంజయరెడ్డి, ఆర్కేవీబీ పేటలో వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, చందురాజు, పురుషోత్తంరాజు నివాళులర్పించారు.

పెనుమూరు: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, నాయకులు దాము, మనోహర్, దూది మునేంద్ర, కృష్ణారెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ హరిబాబు, ఢిల్లీకుమార్, మోహన్, మధన్, విష్ణు, గోపి, నెల్లెపల్లిలో సర్పంచ్ గంగయ్య, వెంకటరెడ్డి, రవీంద్రరెడ్డి పుష్పాంజలి ఘటించారు.



ఎస్ఆర్‌పురం: అన్నదానం చేస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి



వెదురుకుప్పం: పచ్చికాపల్లంలో..



పాలసముద్రంలో..



జీడీనెల్లూరులో..



కార్వేటినగరంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆర్కే వీబీపేటలో అన్నదానం

వేడుకగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ



మహా కుంభ కలశం ఊరేగింపులో గ్రామస్తులు

గంగాధరనెల్లూరు: మండల పరిధిలోని ముసలయ్యగారిపల్లెలో పునర్నిర్మించిన గంగమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అష్టబంధన, మహా కుంభాభిషేకాన్ని తిరుత్తణికి ఆలయానికి చెందిన వేద పండితులైన శివకుమార్ గురుకుల్, గోపిగురుకుల్ ఆధ్వర్యంలో పలువురు అర్చకులు మంగళవాయిద్యాల నడుమ వేదోక్తంగా నిర్వహించారు. అమ్మవారి మహా కుంభ కలశాన్ని ఆలయ ప్రదక్షిణ నిర్వహించి, శిఖర కలశానికి పవిత్ర జలంతో మహా కుంభాభిషేకం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పాలసముద్రం: మండల పరిధిలోని బలిజకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 1992-93లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. 28 సంవత్సరాల అనంతరం కలుసుకున్న వారు ఒక్కరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో గడిపిన రోజులను గుర్తు చేసుకుని ఆహ్లాదకరంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేయాలని నిర్ణయించారు. పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, మునిరత్నంనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.